మట్టి ప్రతిమల పంపిణీ

రంగంపేట: వినాయక చవితి సందర్భంగా రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అడుసుమిల్లి బాబు ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని వెంకటన్నపేట గ్రామంలో పర్యావరణ హితమైన మట్టి వినాయక ప్రతిమలను గ్రామస్తులందరికీ ఉచితంగా పంపిణీ చేశారు.

పెదపూడి: మండలంలోని జి.మామిడాడ మెయిన్‌రోడ్డులో మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను స్థానిక లయన్స్‌క్లబ్ ప్రతినిధి ఛత్రపతి శివాజీ భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.

బిక్కవోలు: మండలంలోని పందలపాక సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద పందలపాక స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ద్వారంపూడి శ్రీనివాస్‌రెడ్డి వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సమితి కార్యదర్శి గొలుగూరి నాగిరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, గొలుగూరి శేఖర్‌రెడ్డి, దానబోయిన వెంకటరామ ప్రసాద్, కొవ్వూరి సతీష్ రెడ్డి, గొలుగూరి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక ప్రధాన రహదారి పక్కన వేంచేసియున్న శ్రీవినాయకుని ఆలయం వద్ద కమిటీ సభ్యులు చవితి వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం, అచ్చియ్యపేట, వెలమపేట, బత్తుల వారి వీధి, మురళీనగర్, డ్రైవర్స్‌కాలనీ, పలు గ్రామాల్లో చవితి వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు.

కిటకిటలాడిన మార్కెట్లు

రాజానగరం: నియోజకవర్గంలోని రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండల కేంద్రాల్లో వినాయక చవితి సందర్భంగా పూలు, పండ్లు, పత్రి కొనుగోలు చేసే భక్తులతో మార్కెట్లు కిటకిటలాడాయి.

పింఛన్లతో ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- గాదరాడలో నూతన పింఛన్ల పంపిణీ



గాదరాడలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, విజయలక్ష్మి

మధురపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతినెలా ఠంచన్‌గా అందజేస్తున్న సామాజిక పింఛన్లతో లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. నియోజకవర్గంలో నూతనం మంజూరైన 2,075 పింఛన్లను ఆదివారం కోరుకొండ మండలం గాదరాడలో ఆయన పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ నియోజకవర్గంలో 40,273 మందికి పింఛన్లుగా ప్రతినెలా 11,11,58,300 పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. చంద్రబాబు పాలనలో కేవలం 30 వేల మందికి మాత్రమే అందజేసేవారన్నారు. అలాగే 92 శాతం మంది పేదలకు తెల్ల రేషన్ కార్డులు అందజేశామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.1,100 కోట్లు, సంక్షేమ పథకాలకు రూ.1,000 కోట్లు ఖర్చు చేశామన్నారు. గాదరాడ గ్రామాభివృద్ధికి రూ.1.60 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. కాగా..కోరుకొండ హరేరామ సమాజం నుంచి గాదరాడ గ్రామం వరకూ భారీ బైక్ ర్యాలీ జరగింది. ఎమ్మెల్యే జక్కంపూడి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నాయి.

చంద్రబాబు అజెండాయే జనసేన జెండా

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అజెండాతోనే జనసేన అధినేత పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే రాజా అన్నారు. చంద్రబాబును సీఎం చేయాలన్నదే పవన్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన చంద్రబాబుకు ఆయన మద్దతు పలకడం దుర్మార్గమన్నారు. జనసేన రాజానగరం ఇన్‌చార్జిగా చెలామణి అవుతున్న బత్తుల బలరామకృష్ణ తన భార్య వెంకటలక్ష్మితో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, జెడ్పీటీసీలు కర్రి నాగేశ్వరరావు, వాసంశెట్టి పెద్దవెంకన్న, చల్లమళ్ల లక్ష్మి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ కన్వీనర్లు గణేశుల పోసి, దూలం పెద్ద, గండి నానిబాబు, కరుటూరి హరి, గంటా శ్రీను, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, పార్టీ నాయకులు హరిబోలు చినబాబు, కడియాల పాపారావు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



బలభద్రపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- బలభద్రపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

బిక్కవోలు: ప్రజలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బలభద్రపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో అవినీతికి తావు లేకుండా తమకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని మహిళలు, వృద్ధులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి నిరుపేదలే లేని రాష్ట్రంగా మార్చాలనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుంగా రామారావు, మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి, కొమరిపాలెం ఉప సర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ మేడపాటి ఆనందరెడ్డి, చిన్నం వీర్రాఘవరెడ్డి, సబ్బెళ్ల వీర్రాఘవరెడ్డి, నల్లమిల్లి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

పెదపూడి: మండలంలోని జి.మామిడాడలో ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు, విశ్వకర్మ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా నమామ్ గంగా ప్రముఖ్ మురముళ్ల వెంకటరమణ విశ్వబ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులోని మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

సర్పంచ్‌కు మాతృ వియోగం

సీతానగరం: సీతానగరం పంచాయతీ సర్పంచ్ కోండ్రపు ముత్యాలు తల్లి పెంటమ్మ (80) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ముత్యాలు కన్న తల్లిదండ్రులు రెండేళ్ల క్రితం మరణించగా, దత్తత తీసుకున్న పెంటమ్మ అనారోగ్యంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆమెకు వైఎస్సార్ సీపీ నాయకులు సంతాపం తెలిపారు.

సంక్షేమ పథకాలు జగన్‌తోనే సాధ్యం



గాదెలపాలెం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తోట నరసింహం

గోకవరం: సంక్షేమ పథకాలు అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. గాదెలపాలెంలో తుమ్మలపల్లి గంగాధర్, గునిపే ఏడుకొండలు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయసమావేశానికి తోట నరసింహం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పక్క రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. గ్రామాల్లో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ, అత్తులూరి సాయిబాబు, గుల్లా ఏడుకొండలు, దాసరి చినబాబు, రామకుర్తి మూర్తి, ఇజ్జిన కిరణ్ కుమార్ కురాకుల సుమంగళి, పత్తి రమేష్, పలువురు ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

రంగంపేట: స్థానిక మంచినీటి చెరువు వద్ద కొలువైయున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. చేతివృత్తుల కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు ఎం.సాయిరాం, వుండవిల్లి మాణిక్యం, చీపురు ఆంజనేయులు, మండవిల్లి గుప్తా, పేపకాయల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.